విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



వృద్ధురాలికి జిల్లా అధికారుల అండ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నలుగురు కుమారులను కోల్పోయి, వృద్ధాప్యంలో ఎటువంటి ఆదరణ లేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఓ వృద్ధురాలికి జిల్లా అధికారులు అండగా నిలిచారు. ఆరణి బుజ్జమ్మ అనే 90 ఏళ్ల వృద్ధురాలు ప్రతిరోజు అల్లిపురం నుంచి వచ్చి నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్ కు వచ్చి రోడ్డుమీద టెంకాయలు అమ్ముకుంటూ జీవిస్తోంది. ప్రభుత్వం వృద్ధాప్య పింఛన్ ఇస్తున్నప్పటికీ, భర్త ను, నలుగురు కుమారులను కోల్పోయి పోషణకు, మందులకు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఓ దినపత్రికలో ప్రచురించగా జిల్లా అధికారులు స్పందించారు. ఆమెకు రూ. 17,500 ఆర్థిక సాయం అందించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ హరి నారాయణన్ సమక్షంలో ఆమెకు నగదు అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులను అభినందించిన కలెక్టర్, ఆమెకు ప్రతినెల అవసరమైన మందులు అందించాలని డిఎంహెచ్ఓ కు సూచిం చారు. ఆమెకు అంగీకారం అయితే వృద్ధాశ్రమంలో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ, డి ఆర్ డి ఏ పీడీ సాంబశివారెడ్డి, డీఎంహెచ్వో పెంచలయ్య, హౌసింగ్ పీడీ నాగరాజు, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, ఇరిగేషన్ ఎస్ ఈ కృష్ణ మోహన్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న అన్నా క్యాంటీన్ భోజనం

విశాలాంధ్ర-రాపూరు:రాపూరులో కురుగొండ్ల రామకృష్ణ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టిడిపి వెంకటగిరి నియోజకవర్గ సమన్వయ కర్త కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ఐదు రూపాయలకే అన్న క్యాంటీన్ ద్వారా భోజనం అందిస్తున్నారు. వారికి ప్రతిరోజూ మధ్యాహ్నం పేదల కడుపు నింపుతూ అన్న క్యాంటీన్ ద్వారా అందిస్తున్న భోజనాన్ని వర్షం సైతం లెక్క చేయకుండా ప్రతి ఒక్కరికి సుమారు 300 మందికి ఐదు రూపాయలకే భోజనం అందిస్తున్నారు. రాపూరు మండల టిడిపి అధ్యక్షులు దందోలు వెంకటేశ్వర్లు రెడ్డి, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి నువ్వుల శివరామకృష్ణ, రాష్ట్ర ఎస్సి సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ పచ్చిగళ్ల రత్నయ్య, రాపూరు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు అన్నా క్యాంటీన్‌లో స్వయంగా సేవలందించారు.

జీఎస్టీ ఇన్వాయిస్ మోసాలకట్టడికి తీసుకున్న చర్యలేమిటి?

పార్లమెంటులో ప్రశ్నించిన ఎంపీ ఆదాల

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: గత ఐదేళ్లలో జీఎస్టి ఇన్వాయిస్ మోసాల కట్టడికి ఏం చర్యలు తీసుకున్నారని నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పార్లమెంట్లో ప్రశ్నిం చారు. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సోమవారం రాతపూర్వకంగా సమాధాన మిస్తూ ఈ మేరకు గత ఐదేళ్లలో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 26,254 కేసులు నమోదయ్యాయని తెలిపారు. త ద్వారా1,15,457 కోట్ల రూపాయలు దుర్వినియోగం జరిగి నట్టు గుర్తించామని పేర్కొన్నారు. 10,346కోట్ల రూపాయలు రికవరీ చేసి1,239 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగ ణం లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామాల ను కేంద్ర బృందాలు సందర్శించి, గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, మరుగుదొడ్లు, తడి చెత్త, పొడి చెత్త, మురుగు నీటి నిర్వహణ మొదలైన అంశాలను పరిశీలించి పాయింట్లు కేటాయిస్తా రన్నారు. ప్రతి గ్రామంలో కూడా ప్రజలకు అవగాహన కల్పించి పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులకు సూచిం చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల ప్రకారం గ్రామాల్లో పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణ, చెత్త సేకరణ అంశాల పట్ల ప్రత్యేక దృష్టి సారించి, అన్ని గ్రామాలు కూడా కేంద్ర బృందాల సర్వేలో మంచి పాయింట్లు సాధించేలా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వికాస్, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, డిపిఓ సుస్మిత పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్‌లో సిటిజన్ ఫీడ్ బ్యాక్ ఇవ్వండి: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నగరాలను స్వచ్ఛతవైపు సమాయత్తం చేసే ఉద్దే శంతో, కేంద్ర - హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ , స్వచ్ఛాంధ్రప్రదేశ్ వారు, స్వచ్ఛ సర్వేక్షన్ 2023 ను చేపట్టారు. ఇందులో భాగంగా, పౌరుల నుండి నగరంలో నిర్వహిస్తున్న స్వచ్ఛత పట్ల (ప్రజా అభిప్రాయ సేకరణ) సిటిజన్ ఫీడ్ బ్యాక్ సర్వే చేస్తున్నారు. స్వచ్ఛభారత్ లో భాగంగా నగర స్వచ్ఛతపై ప్రజల అభిప్రాయం వెల్లడించేందుకు అవకాశం ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది స్వచ్ఛ ర్యాంకులను ప్రకటించనున్నది. ఇందులో భాగంగా ఎంపిక చేసిన నగరాల్లో కేంద్రం సర్వే నిర్వహిస్తోంది. స్వచ్ఛతకు సంబంధించిన వివిధ అంశాలపై సర్వే నిర్వహింపబడుతుంది, అందుపై ప్రజల సంతృప్తి మేరకు అభిప్రాయాలు ఆన్లైన్ సర్వే నందు తెలుపవలసి ఉంటుం ది. వీటిలో ప్రజాభిప్రాయ సేకరణకు 50 శాతం పైబడి ప్రాధాన్యత కల్పించడం జరుగుతుంది. జాతీయ స్థాయిలో ఉత్తమ నగరాలుగా ఎంపిక కావాలంటే సదరు సర్వేలో ఎక్కువ మార్కులను సాధించాల్సి ఉంటుంది. గడచినా సంవత్సరాల్లో నిర్వహించిన సర్వే ప్రకారంగా జాతీయ స్థాయిలో మన ర్యాంకులు 2018 - 193, 2019 - 134, 2020 -185, 2021- 106 గా ఉండగా 2022లో జాతీయ స్థాయిలో నెల్లూరు నగరపాలక సంస్థ 61వ ర్యాంకు సాధించగా, ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో నెల్లూరు నగరపాలక సంస్థ 3వ ర్యాంకు సాధించింది. నెల్లూరునగర జనాభా సుమారు 8 లక్షలు ఉండగా, స్వచ్ఛభారత్ ఓటింగ్‌లో 1.20లక్షల మందికి పైగా పాల్గొ నాల్సి వుంది. ఈ సంవత్సరం జాతీయ స్థాయి లో మొదటి 30 ర్యాంకు లోపు సాధించాలనేది లక్ష్యంగా ఆశి స్తున్నామని కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపి ఆస్థానం సాధించాలంటే నగర ప్రజలంతా ఆన్లైన్ సర్వే నందు భాగస్వా ములై స్పందిం చాల్సిన ఆవశ్యకత ఉందని నగర ప్రజలను కొరారు. దీని కోసం ఇప్పటికే సామాజిక మాధ్యమాలు, నగర పాలక సంస్థ ఫేస్బుక్, వెబ్సైట్లు ద్వారా ప్రచారం నిర్వ హిస్తోంది. నగరంలోని ప్రధాన కూడళ్లు, ఇతర ప్రాంతాల్లో క్యూఆర్ కోడ్ బోర్డులు, అవగాహన కల్పిస్తూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తు న్నారు. సదరు సర్వే నందు పాల్గొనేం దుకు మొబైల్ ఫోన్ ప్లే స్టోర్ లో ఓట్ ఫర్ యువర్ సిటీ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలి. తదుపరి నగరంలో పారిశుద్ధ్యం, తాగునీరు, ఇంటింటా చెత్త సేకరణ, మౌలిక సదుపా యాలపై నగర ప్రజలు తమ అభిప్రాయాలను తెలపాల్సి ఉం టుం ది. ప్రతి ప్రశ్నకు విడివిడిగా సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. వెబ్సైట్లో కూడా ఓటు వేసేందుకు అవకాశం ఉంది. కేవలం ఆగస్టు 15, 2023 వరకు మాత్రమే అవకాశం ఉం టుంది.

బిఏఎస్ స్కీమ్ అవకతవకలపై విచారణ చేపట్టాలి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: బిఏఎస్ స్కీం లో అవకతవకలు జరిగాయని, చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రజా సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు గద్దల మునయ్య కోరారు. ఈ మేరకు స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మునయ్య మాట్లాడుతూ ఎస్ సి, ఎస్ టి విద్యార్థుల, విద్యార్థులకు విద్యను అందించాలనే ఉద్దేశంతో ఐటీడీఏ, సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా బి ఏ ఎస్ స్కీమును ప్రభుత్వం ప్రవేశపెట్టారని తెలిపారు. ఆ నిధులను పలువురు దుర్వినియోగం చేశారని తీవ్రస్థాయిలో ఆరోపణలు ఉన్నాయన్నారు. ఆ దుర్వినియోగంపై జిల్లా ఉన్న తాధికారులు సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులు డి.చిరంజీవి తదితరులు వినతి ఇచ్చిన వారిలో ఉన్నారు.

ట్రావెల్స్ బస్సును ఢీ కొన్న లారీ

- పలువురు ప్రయాణికులకు గాయాలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కొడవలూరు మండలం రాజుపాలెం టపా తోపు సెంటర్ వద్ద ఆగివున్న ట్రావెల్స్ బస్సును లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో పలు వురు ప్రయాణి కులకు గాయాలయ్యాయి. తృటిలో ప్రాణాపాయం తప్పింది. హైదరాబాదు నుండి నెల్లూరు వెళుతున్న వేలుమూరీ కావేరీ ట్రావెల్స్ బస్సు జాతీయ రహదారిపై కొడవలూరు మండలం టపాతోపు మలుపు వద్ద ప్రయాణికులు ను దించుతున్న సమ యంలో అదే మార్గం లో వస్తున్న లారీ బస్సు వెనుక వైపున ఢీ కొట్టడతో పలువురు ప్రయానికులకు గాయాల య్యా యి. ప్రమాద సమయంలో బస్సు లో పనెండు మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం.లారీ డ్రైవర్ కుస్వల్ప గాయాలయ్యాయి.

జిల్లాలో ఏపీ రెగ్యులేరిటీ కమిషన్ పర్యటన

పలు సబ్ స్టేషన్ లలో వివిధ అంశాలపై తనిఖీలు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ రెగ్యులేరిటీ కమిషన్ చైర్మన్ జస్టిస్ సివి నాగార్జున రెడ్డి, కమిషన్ సభ్యులతో కలిసి సోమవారం 33/11 కె.వి. మనుబోలు విద్యుత్ ఉపకేంద్రం, 132 కెవి నవలాకుల గార్డెన్స్ ఉపకేంద్రం, 33/11 కెవి ఏ.కె.నగర్ ఉపకేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రెగ్యులేరిటీ కమిషన్ సబ్ స్టేషన్ లలో పలు అంశాలపై తనిఖీలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రెగ్యులేరిటీ కమిషన్సభ్యులుటి.రామసింగ్, పి.వెంకటరామరెడ్డి, ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీ కె.సంతోష రావు, ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ సుబ్బరాజు, ట్రాన్స్ కో డైరెక్టర్ భాస్కర్, ట్రాన్స్ కో చీఫ్ ఇంజినీర్ శ్యామ్ ప్రసాద్, ఉమ్మడి జిల్లా ఎస్ఈ బి వెంకట సుబ్బయ్య, శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు షేక్. ఇస్మాయిల్, సోమశేఖర్ రెడ్డి, శ్రీధర్, పరంధామయ్య, మధు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పెంచలకోనలో బహిరంగ వేలం పాటలు, సీల్డ్ టెండర్లు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలం లోని పెంచలకోన క్షేత్రం నందు సోమవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఆలయ చైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి, ఆలయ అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వ హణ అధికారి కోవూ రు జనార్ధనరెడ్డి అధ్వార్యాన జరిగిన బహిరంగ వేలం పాటలు సీల్డ్ టెండరు నిర్వహించారు. ఈ టెం డర్లలో ఎన్.శ్రీనివాసులు శ్రీవారి నిత్యాన్నదానంకు భక్తులు సమర్పించిన మిక్స్ బియ్యం (సుమారు 10 టన్నులు)1 కే.జి రూ.35 చొప్పున బహి రంగ వేలం పాటలో హెచ్చు పాడారు. పి. పెంచలరత్నం దేవస్థానం బిల్డింగ్స్ నెల వారి లైసెన్సు ఇచ్చుట (కళ్యా ణ మండపం) బిల్డింగ్ -1 నెల ఒకటికి రూ.25 వేలు , బిల్డింగ్ -2 కి.డి.నారాయణ రూ.18 వేలు హెచ్చు పాటపడి పాట దక్కించుకున్నారు. ఎన్. గిరిధర్ రెడ్డి వంట చెరకు సరఫరా చేయుట తక్కువ కోడ్ చేయగా మిగిలిన తల నీ లాలు పోగు చేసుకున్న హక్కు భద్రపరచిన తలనీనాలు (సు మారు 500 కే.జీలు పైన), షె డ్యూల్లో తెలిపిన ఎయిర్ కండి షనర్ సప్లై చేయుట, వేలంపాట లు మాత్రం టెండర్ దారులు పాల్గొననందున వాయిదా వేశరు. తిరిగి బహిరంగ వేలం , సీల్డ్ టెండర్లు ఆగస్టు 3 వతేదీ గురువారం ఉదయం 10:30 గంటలకు నిర్వ హిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్, కార్యని ర్వహణాధికారి కె.జనార్ధన్ రెడ్డి, ధర్మకర్త మండల చైర్మ న్ చెన్ను తిరుపల్ రెడ్డి, దేవవా దాయ శాఖ ఇన్స్పెక్టర్ సుధీర్ బాబు, ఆలయ ప్రధాన అర్చకు లు ,పెంచలకోన ఆఫీసు సిబ్బం ది పాల్గొన్నారు.

20 నెలలుగా పూట గడవని స్థితిలో గ్రీన్ అంబాసిడర్లు

విశాలాంధ్ర -జలదంకి: 20 నెలలుగా జీతాలు అందక పూటగడవక పస్తులు ఉండాల్సి వస్తుందని గ్రీన్ అంబాసిడర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిపిఎం నాయకులు తాళ్లూరి మాలాద్రి ఆధ్వర్యంలో జలదంకి ఎంపీడీవో ఆఫీసు వద్ద సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టడంతో విషయం వెలుగులోకి వచ్చింది. సోమవ రపాడు కృష్ణాపాడు పంచాయతీల పరిధిలో పనిచేస్తున్న నిరుపేదలైన గ్రీన్ అంబాసిడర్లకు కొంత మందికి 8 నెలలు, కొంతమందికి 20 నెలల వరకు జీతాలు అందాల్సి ఉంది. పూట గడవని పరిస్థితిలో,అర్ధాకలితో పనిచేస్తున్నామని తమకు జీతాలు ఇప్పించాల్సిందిగా కోరుతూ జలదంకి ఎంపీడీవో శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేశారు.

మైండ్ గేమ్ సినిమా పోస్టర్ రిలీజ్

విశాలాంధ్ర - నెల్లూరు టౌన్: ఆదివారం నెల్లూరు లోని టౌన్ హాలులో శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ - జి.ఎస్.టి. అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ ఉషా కిరణ్ చేతుల మీదుగా "మైండ్ గేమ్" చిత్రం పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా శ్రీరామరాజు మాట్లాడుతూ ఎమ్.వి.మూవీ మేకర్స్ నుండి మొదటి సినిమాగా 'మైండ్ గేమ్' అనే మూవీ రాబోతుంది. ఈసినిమా అన్ని వర్గాల ఆడియన్స్ కి నచ్చే విదంగా తీర్చిదిద్దారు. సినిమాను ఆదరించాలని కో రా రు. ఈసినిమాని ఎంతో ప్రతిష్టాత్మా కం గా నిర్మించారని తెలిపారు నిర్మాత మురళీ, లక్ష్మీ తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రొడ్యూ సర్ మురళి, లక్ష్మి, డైరెక్టర్ కిషోర్ శ్రీకృష్ణ, హీరో- హీరోయిన్స్ శ్రీరామ్, విజయలక్ష్మి, సినిమాటోగ్రాఫర్ బాలు, మ్యూజిక్ డైరెక్టర్ మహేష్, ఎడిటింగ్ లైట్ లైన్ స్టూడియోస్, డాన్స్ రామారావు, రచయిత మురళీమోహన్ రాజు, ఫకీర్ రాజు, నెల్లూరు కళాకారులు పాల్గొన్నారు.

బాలకృష్ణ పై సీఎం వ్యాఖ్యలను ఖండించిన అభిమానులు

విశాలాంధ్ర - కావలి: వెంకటగిరి చేనేత భరోసా సభలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకించి నందమూరి బాలకృష్ణ ని వ్యక్తిగతంగా ఆయన స్థాయి దిగజార్చి మాట్లాడారని ఈ మాటలను నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ తీవ్రంగా ఖండిస్తుందని అభిమా నులు పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయ ఆవరణలో సోమవారం కావలి డివిజన్ వైడ్ నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ నందమూరి బాలకృష్ణ ఒక సినీ నటుడుగా, హిందూపురం శాసనసభ్యుడిగా, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్ గా ప్రజలకు సేవలు అందిస్తున్నారని, క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా లక్షలాది మందికి ప్రాణదానం చేస్తున్నారన్నారు. హిందూపురం శాసనసభ్యుడుగా ఎనలేని అభివృద్ధి చేసి ప్రజల మనలను పొంది రెండవసారి శాసనసభ్యుడిగా గెలుపొందడం జరిగిందన్నారు. 23 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రి పదవి వారి ఇళ్లలో ఉన్న ఏనాడు ఒకరిని దూషించడం గాని, అవినీతికి పాల్పడటం గాని జరగలేదన్నారు. పార్టీ అభివృద్ధికి, ప్రజలకు సహాయ సహకారాలు అందించడం కోసం తన వ్యక్తిగత నిధులను కూడా బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ కు అయితేనేమి, హిందూపురం నియోజవర్గ అభివృద్ధికి ఖర్చు చేస్తున్నారన్నారు. ఇటువంటి సంఘసంస్కర్త, అవినీతి లేని నాయకుడుని ముఖ్యమంత్రి దుర్భాషలాడటం పనికిమాలిన చర్యన్నారు. శవ రాజకీయాలతో రాజకీయాల్లోకి వచ్చి తండ్రి ముఖ్యమంత్రి పదవిని అడ్డు పెట్టుకొని రూ.43000 కోట్ల రూపాయలను దోచుకొని, సిబిఐ కేసులో ఇరుక్కొని 16 నెలల పాటు జైల్లో ఉండి 12 కేసులు నమోదు చేయించుకుని వేల కోట్ల రూపాయల ఈడి కేసుల్లో ఉన్న నువ్వా..! బాలయ్య బాబు గురించి విమర్శించేది? అని ప్రశ్నించారు. జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈనాలుగు సంవత్సరాలలో రాష్ట్రాన్ని అవినీతి ఆంధ్రప్రదేశ్ గా మార్చేశాడన్నారు. నీవు, నీ మంత్రులు నీ సొంత ఫ్యాక్టరీల ద్వారా నాసిరక మద్యాన్ని తయారు చేసి ప్రజల ప్రాణాలను హరిస్తున్నారన్నారు. ఈ మద్యం ద్వారా వచ్చే వివిధ రకాల క్యాన్సర్లకు ఉచితంగా వైద్యం చేయించి, వేలాది మందిని బాలయ్య బాబు కాపాడుతున్నాడన్నారు. నీది అవినీతి చరిత్ర అయితే నందమూరి కుటుంబానికి నీతి చరిత్ర ఉన్నదని, బాలయ్య బాబు ఒక్క షోలో సరదాగా మాట్లాడిన మాటలను అలాగే చంద్రబాబు నాయుడు ఆహా షోలో సరదాగా మాట్లాడిన మాటలను వివరీతార్థాలను తీసి జగన్ అతను స్థాయిని దిగజార్చుకున్నాడన్నారు. అలాగే లోకేష్ బాబు మీద చేసిన విమర్శలకు ఆనాడు శాసనమండలిలో, శాసనసభలో వివరణ ఇవ్వటం జరిగిందన్నారు. ఈ నాలుగు సంవత్సరాలలో రాష్ట్ర రాజకీయాల్లో విఫలమై, మీ మాటలతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రజలని మభ్యపెట్టాలని చుస్తున్నారని, మరొకసారి నందమూరి బాలకృష్ణ మీద వ్యక్తిగతంగా మాట్లాడితే తీవ్ర స్థాయిలో తిరగబడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వైడ్ బాలకృష్ణ వ్యవస్థాపక అధ్యక్షులు బొగ్గవరపు శ్రీనివాసరావు, అధ్యక్షులు జ్యోతిబాబు రావు, ప్రధాన కార్యదర్శి చవల రామకృష్ణ, సలహాదారు గుత్తికొండ కిషోర్ బాబు, ద్రోణాదుల వెంకటరావు, అక్కిలిగుంట సూర్య ప్రకాష్ రావు, కరిముల్లా, మహేష్ నాయుడు, అంబటి కిషోర్, షేక్ రఫీ, ఉప్పాల శ్రీనివాసులు, కొండ వెంకట్రావు, మద్దూరు రవి, కంచర్ల రఘు, షేక్ కాలేష, తిరుపాలు, ఇంజం మనోహర్, పోసిన శ్రీనివాసులు, గంగినేని సురేంద్ర, అభిమానులు పాల్గొన్నారు.

కందుకూరు టిడిపి ఇంచార్జ్ ఇంటూరి మానవత్వం

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ : కందుకూరు సమీపంలోని సిటీఆర్ వద్ద ఆటో, బైకు ఢీకొని ప్రమాదం జరగగా ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. అదే సమ యంలో అటువైపు వెళ్తున్న కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వర రావు వెంటనే స్పందించి గాయపడ్డ వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. వెంటనే 108 కి ఫోన్ చేసి వివరాల అందించారు 108 వాహనం వచ్చేవరకు అక్కడే వేచి చూసి గాయపడ్డ వారిని అంబులెన్స్ లో ఎక్కించి హాస్పిటల్ కి పంపించారు.

స్పందన అర్జీదారులకు భోజనపొట్లాలు పంపిణీ

విశాలాంధ్ర - కావలి: స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సోమ వారం జరిగిన స్పందన కార్యక్రమంకు వచ్చిన అర్జీదారులకు వింజ మూరు శిశు సంరక్షణ అధికారిణి సిహెచ్ పద్మజకుమారి సహకారంతో భోజనపొట్లాలు, మంచినీటి సీసాలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సిడిపిఓ పద్మజకుమారి మాట్లా డుతూ దూర ప్రాంతాల నుండి తమ సమస్యల పరిష్కారానికి ఆర్డీవో కార్యాల యంకు వచ్చే అర్జీదారులకు ఆకలి తీర్చడం సంతృప్తిని ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్ర మానికి తన సహకారం కొనసాగిస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కావలి శిశు సంరక్షణ అధికారి సౌజన్య, రెడ్ క్రాస్ కోశాధికారి కలికి శ్రీహరిరెడ్డి, మేనేజర్ బియస్ ప్రసాద్, రెడ్ క్రాస్ సిబ్బంది పా ల్గొన్నారు.

మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డితో ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి భేటీ

విశాలాంధ్ర- నెల్లూరు: నెల్లూరు నగరంలోని డైకాస్ రోడ్డు క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సహకార శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డితో ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యా రు. ఈ సందర్భంగా వారు విద్యారంగ సమస్యలతో పాటు జిల్లాకు సంబంధించిన రాజకీయ అంశాలపై చర్చించారు.

మణిపూర్ సీఎం రాజీనామా చెయ్యాలి

విశాలాంధ్ర - కావలి: మణిపూర్ లో గిరిజన మహిళపై జరిగిన సామూహిక హత్యాచారాలకి నిరసనగా సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ అంబేద్కర్ బొమ్మ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచల య్య మాట్లాడుతూ ఇటీవల మణిపూర్ లో ఇద్దరు గిరిజన మహిళలను నగ్నంగా తిప్పడం, ఒక మహిళపై అత్యాచారం చేయడం జరిగిన ఘటనపై సభ్య సమాజం తలదించుకునే లాగా ఉందని, జరిగిన ఘటనపై ఆందోళనలు చేస్తుంటే అక్కడి ముఖ్యమంత్రి ఇదేనా ఇంకా చాలా ఘటనలు జరిగి ఉన్నాయని చెప్పడం చాలా దుర్మార్గమైన విషయమని అన్నారు.

రొట్టెల పండుగ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రొట్టెల పండుగ సందర్భంగా బారాషహీద్ దర్గాకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ యం. హరి నారాయణన్, అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ఎం హరినారాయణన్, ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్ లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై ఈనెల 29వ తేదీ నుండినెల్లూరు నగరంలోని బారాషహీద్ దర్గాలో జరగనున్నరొట్టెల పండగ సందర్భంగా చేపట్టాల్సిన ముందస్తఏర్పాట్ల పైశాఖల వారీగా సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ మాట్లాడుతూ,రొట్టెల పండుగఏర్పాట్లు కు సంబంధించి ఏ శాఖకు కేటాయించిన విధులను ఆ శాఖ భాధ్యతతో, నిబద్ధతతో విధులను నిర్వర్తించి ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దేశం నలుమూలల నుండి ఈ రొట్టెల పండుగకు విచ్చేసే భక్తులకు అసౌకర్యం కలగకుండా పోలీసు శాఖతో సమన్వయం చేసుకొని నెల్లూరు నగరంలో ఆయా రూట్లు వారిగా ఆర్.టి సి బస్సులు నడిచేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఆర్టిసి ఆర్ఎం ను ఆదేశించారు. దర్గా ప్రాంతంలో పారిశుధ్యం ఏర్పాట్లు, పటిష్టంగా చేపట్టడంతో పాటు విచ్చేసే భక్తులకు తాగునీటి సౌకర్యం ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని పురపాలక శాఖ అధికారులను ఆదేశించారు. తాగునీరు లభించే ప్రదేశంలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. లక్షలాది ప్రజలు హాజరవుతున్న దృష్ట్యా, రాత్రి వేళల్లో లైటింగ్ ఏర్పాట్లు పటిష్టంగా చేయాలన్నారు. స్వర్ణాల చెరువు ఘాట్ ల వద్ద బారికేడ్లు, అవసరం మేరకు పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పోలీస్ అధికారులకు సూచించారు. రెస్క్యూ టీమ్ లను కూడా ఏర్పాటుచేయాలన్నారు.దర్గా ప్రాంతంలో, నెల్లూరు నగరంలో పండుగ రోజుల్లో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్, పోలీసు శాఖ అధికారులకు సూచించారు. పార్కింగ్ ప్రదేశాల్లో కూడా భక్తులకు అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లుతో పాటు బంధోబస్తు ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన వైద్య క్యాంపులు ఏర్పాటు చేసి 104,108 వాహనాలతో పాటు డాక్టర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని ఆదేశించారు. స్వర్ణాల చెరువులో నీరు సమృద్ధిగా ఉండేట్లు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. అవసరమైన బోట్లు ను, ఈతగాళ్ళ ను సిద్ధంగా ఉంచాలని మత్స్య శాఖ అధికారులకు సూచించారు. నగరానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా దర్గాకు వచ్చేలా భక్తులకు తెలిసేలా రూట్ మ్యాప్ లను పార్కింగ్ ప్రదేశాల్లో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ మునిసిపల్ అధికారులను ఆదేశించారు. రొట్టెల పండుగ జరుగు రోజుల్లో దర్గా పరిసర ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా సంబంధిత సచివాలయాల ద్వారా పాసులు జారీ చేయాలని, ఈ ఏర్పాట్లను సీనియర్ అధికారి పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, మునిసిపల్ కమీషనర్ కు సూచించారు. పోలీసు శాఖ, అగ్నిమాపక శాఖ, పురపాలక శాఖ, విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చేపట్టాల్సిన ముందస్తు చర్యలు పటిష్టంగా చేపటాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, అడిషనల్ ఎస్పీ హిమవతి, ఆర్డిఓ మలోల పాల్గొన్నారు.

ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులుగా మోహన్ రాజు

విశాలాంధ్ర - కావలి: రాష్ట్ర ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పోట్లూరి భాస్కర్ రావు అధ్వర్యంలో తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ స్థానిక శ్రీ రామ తులసి కళ్యాణ మండపంలో అత్యంత వైభవంగా ప్రమాణ స్వీకారం చేసింది. నూతన తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కే.మోహన్ రాజు నియమితులు అయిన సందర్భంగా కావలి ఛాంబర్ ఆఫ్ కామర్స్ వ్యాపారస్తులు చన్నా వెంకట్రామయ్య, పాదర్తి నాగరాజు, సువర్ణ హెూం నీడ్స్ శ్రీనివా సులు ఆయనను శాలువాతో సత్కరించి బొకే ఇచ్చి అభినందనలు తెలిపారు.

వాలంటీర్ కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కావలి : స్థానిక వైకుంఠ పురం 38 వ వార్డు వాలంటీర్ అన్న పూర్ణ శనివారం అనారోగ్య కారణంగా మృతి చెందిం ది. సోమ వారం ఆమె భౌతిక కాయానికి కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమా ర్ రెడ్డి నివాళులర్పించారు. అనం తరం వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

అరుణాచలం గిరిప్రదక్షిణకు ఆర్టీసి ప్రత్యేక బస్సు

విశాలాంధ్ర - కావలి: పరిసర ప్రాంత ప్రజల చిరకాల కోరిక మేరకు ప్రతి పౌర్ణమికి అరుణాచలం గిరిప్రదక్షిణకు వెళ్లే భక్తులు, యాత్రి కుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు ఏర్పాటు చేస్తున్నామని, రద్దీ ఎక్కువగా ఉంటే మరో బస్సును కూడా ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఎపియస్ ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు సోమవారం తెలిపారు. ఈబస్సులు జులై 31వ తేది ఉదయం 8గంటలకు కావలిలో బయలు దేరి రాత్రికి అరుణాచలం చేరుతాయని, గిరిప్రదక్షిణ అనంతరం తిరిగి బయలుదేరి ఆగష్టు 1తేదీ సాయంత్రానికి కావలికి వస్తాయన్నారు. ఈ సర్వీసులకు సీట్ రిజర్వేషన్ చేయడం ప్రారంభించామని, గిరి ప్రదక్షణకు వెళ్ళు కావలి ప్రాంత ప్రజలు, భక్తులు ముందుగా రిజర్వేషన్ చేయించాకోవాలని డియం శ్రీనివాసులు కోరారు.

ఎంపి, ఎమ్మెల్యేకు చుక్కలు చూపిన మత్స్యకారులు

విశాలాంధ్ర - కావలి: మత్స్యకారుల ఆత్మీయ సమావేశం కావలి పట్టణంలోని ఆర్ఎస్ఆర్ కళ్యాణ మండ పంలో ఆదివారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, రాజ్యసభ ఎంపి బీద మస్తాన్ రావు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మత్స్యకార నేతలు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ ఘనతను చాటుతున్న సమయంలో కొందరు మత్స్యకారులు ప్రసంగానికి అడ్డు తగిలారు. గత ప్రభుత్వంలో మత్స్యకారులకు లభించిన ప్రోత్సాహకాలు, రాయితీలు ప్రస్తుతం ఎక్కడ ఉన్నాయి? అని ప్రశ్నించారు. వెంటనే వారిని పులువురు సముదాయించారు. ఇబ్బందికరంగా ఉండటంతో పోలిసుల సహాయంతో వారిని బయటకు పంపి తలుపులు మూసి వేశారు. ఈ పరిణామానికి ఎమ్మెల్యే, ఎంపి లు ఖంగు తిన్నారు. సభా వేదిక పై ప్రసంగించిన నేతలు సైతం గత ప్రభుత్వంలో మాదిరి రాయితీలు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీల

మనసులు గెలుచుకున్న యువ నాయకుడు లోకేష్: ఇంటూరి

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: ఎస్సి, ఎస్టీ, బీసీ ముస్లిం మైనార్టీ మనసులను గెలుచుకున్న యువనాయకుడు నారా లోకేష్ అని టిడిపి నాయకులు ఇంటూరి నాగేశ్వర రావు అన్నారు.యువగళం పాదయాత్రలో భాగంగా కందుకూర్ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరావు, ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ రఫీ లోకేష్ తో నడిచారు. లోకేష్ పాదయాత్రలో భాగంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల మీద వారి ప్రశ్నలకు సరైన సమాధానాలు చెబుతూ, ఇప్పుడున్న సమస్యలన్నీ తమ ప్రభుత్వం రాగానే అన్ని సమస్యలు తీరుస్తారని హామీ ఇస్తూ పాదయాత్ర ముందుకు సాగుతోందన్నారు. ఈ సందర్భంలో మార్కాపురం నియోజకవర్గంలోని ఫిర్దోస్ నగర్ లోని ముస్లింల సమస్యలను ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రసూల్ ద్వారా తెలుసుకొని రఫీ వారి సమస్యలన్నీ నారా లోకేష్ దృష్టికి తీసుకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన సమస్యలను విని దానికి తగు పరిష్కారాలు త్వరలోనే తమ పార్టీ ద్వారా తీరుస్తానని హామీ ఇచ్చారు. టిడిపి ఎప్పుడు ముస్లింలకు అండదండగా ఉంటుందని వారి జీవనాభివృద్ధి కృషి చేస్తుందని తెలిపారు.

అమరావతి దళిత జేఏసీ నాయకుల అక్రమ అరెస్టులకు ఖండన

విశాలాంధ్ర -కందుకూరు రూరల్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం కోసం అసైన్డ్ భూములను ప్రభుత్వానికి స్వచ్ఛందంగా ఇచ్చిన దళిత రైతులకు కౌలు డబ్బులు చెల్లించకుండా కాలయాపన చేస్తూ , అవమానిస్తున్న వైసీపీ అధినేత రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరొకసారి పేదలను వంశిం చడానికి ప్రయత్నం చేస్తున్నారని నెల్లూరు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే తీవ్రమైన ఆరోపణలు చేశారు. టిడిపి ప్రభుత్వంలో ఉండగా ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు అసైన్డ్ భూములను ప్రభుత్వానికి ఇచ్చిన దళిత రైతులకు 1000 గజాలు కమర్షియల్ ప్లాట్లు కేటాయిస్తే ఆనాడు ప్రతిపక్ష హెూదాలో ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వైసిపి అధికారంలోకి వస్తే 1450 గజాలు కేటాయిస్తామని చెప్పి దళితులను నమ్మించి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత 1450 గజాలు ఇవ్వకపోగా కనీసం కౌలు డబ్బులు చెల్లించకుండా దళితరైతులను ఇబ్బందులకు , తీవ్ర మనస్తాపానికి గురిచేస్తున్నారని మోషే ఆవేదన వ్యక్తంచేశారు. అమరావతి ప్రాంతంలో పేదలకు ఇళ్లస్థలాలు కేటాయించిన , ప్రభుత్వమే ఇల్లు కట్టించినా తెలుగుదేశం పార్టీ వ్యతిరేకం కాదని ఆర్ 3 జోన్లో ఇవ్వాల్సిన స్థలాలు ఆర్ 5 జోన్లో (పరిశ్రమల నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలో) కేటాయించడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. పేదలను , దళితులను జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేసే ప్రయత్నం చేస్తుందని , ఇకనైనా జగన్ ప్రభుత్వం కళ్ళుతెరిచి ధళిత రైతులకు కౌలు డబ్బులు చెల్లించాలని మోషే డిమాండ్ చేశారు. పేదలను మోసం చేస్తున్న జగన్ మోహన్ రెడ్డి అమరావతి ప్రాంతంలో పర్యటనకు వస్తున్నాడనే సమాచారంతో దళిత జేఏసీ నాయకులు పులి చిన్న మరియు వారి అనుచరులు శాంతియుతంగా నిరసన తెలియజేస్తుంటే పోలీసులు అడ్డుకొని అక్రమంగా అరెస్టులు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. పేదలకు , దళితులకు న్యాయం చేయాలని పేదలపక్షాన నిలబడి పోరాటం చేస్తున్న దళిత జేఏసీ నాయకులు పులి చిన్న మరియు అతని అనుచరులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని మోషే తప్పుపట్టారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం దళితులను , పేదలను అవమానిస్తుందని నిజంగా పేదల పట్ల జగన్ మోహన్ రెడ్డికి అభిమానం , ప్రేమ ఉంటే పేదలకోసం టిడిపి ప్రభుత్వం ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కట్టించిన టిట్కో గృహాలు పంపిణీ చేసి నిజాయితీ నిరూపించుకోవాలని మోషే సవాల్ విసిరారు.

ఎస్‌పి స్పందనకు 90 ఫిర్యాదులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమం ఎస్‌పి డా.కె. తిరుమలేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో 90 ఫిర్యాదులు అందాయి. సుదూర ప్రాంతాల ఫిర్యాదుదారులు అందరికీ భోజనాలు, మజ్జిగ అందించారు. స్నేహ పూర్వకంగా తీసుకున్న వ్యక్తిగత సమా చారాన్ని సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేస్తామని మహిళలను బెదిరించి నగదు, బంగారం కాజేసే వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చారు. అనారోగ్యం, ఒంటరి జీవితం గడుపుతున్న వృద్ధులు, సీనియర్ సిటిజన్స్, తల్లిదండ్రుల బాగోగులు చూసు కోకుండా ఆస్థి కోసం వేధింపులకు గురి చేస్తున్న ఫిర్యాదులను మానవతా దృక్పథంతో పరిశీలించి సత్వరం పరిష్కరించాలన్నారు. అధికకట్నం కోసం అత్తింటి వారి వేధింపులకు గురిచేసే ఫిర్యాదులలో కౌన్సెలింగ్ వేదికగా సమస్య పరి ష్కరించి కుటుంబాలను చక్కదిద్దాలన్నారు. నమోదైన దొంగతనం కేసులలో అలసత్వం లేకుండా బృందాలను ఏర్పాటు చేసి చోరీ సొత్తు రికవరీ చేసి భాదితులకు న్యాయం చేయాలని ఆదేశాలిచ్చారు. భూ, ఆస్థి, రెవెన్యూ వంటి సున్నిత అంశాలలో న్యాయపరమైన సలహా లు పొంది శాంతి భద్రతలకు విఘాతం లేకుండా చూడాలని ఆదేశించారు. రోడ్డు ప్రమా దాలు, మిస్సింగ్, హత్య, అనుమానాస్పద మరణాల కేసు లలో లోతైన దర్యాప్తు జరిపి తుది నివేదిక కోర్టులో సమర్పిం చాలని ఆదేశిం చారు. స్పందన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలిం చి, సంబంధిత అధికా రులతో మాట్లాడి, త్వరితగతిన పరిష్కరించి బాధి తులకు న్యాయం చేసేలా ఆదేశాలు జారీ చేశారు. స్పందనలో తల్లి దండ్రులు వేధింపులు, భర్త, అత్తారింటి వేధిం పులు, భూ, ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్ లైన్, అనధికార చీటీలు, ప్రేమపేరుతో మోసం, కుటుంబ కల హాలు, నమోదైన కేసులలో పురోగతి, ఇతర వివాదాలు, సమస్యల ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్), రూరల్ పా ల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులపై ముఖ్యమంత్రి నిర్లక్ష్యం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అగ్రిగోల్డ్ బాధితులపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు అన్నారు. అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలపై సోమవారం నెల్లూరు బృందావనం లోని పాత అగ్రిగోల్డ్ కార్యాలయం వద్ద నుండి అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రదర్శనగా బయలుదేరి గా నగరంలోని గాంధీ బొమ్మ వి ఆర్ సి సెంటర్ మీదుగా కలెక్టర్ కార్యా లయం వద్దకు చేరుకొని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ధర్నాలో వివిధ రాజకీయ పక్షాలకు చెందిన పలువురు నాయకులు పాల్గొని అగ్రిగోల్డ్ బాధితులకు తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి పాదయాత్ర చేస్తూ అగ్రిగోల్డ్ బాధితులకు అధికారం చేపట్టిన 6 నెలల్లోనే వడ్డీతో సహా చెల్లిస్తానని హామీ ఇచ్చారని, కానీ కొంత మందికి నగదు చెల్లించారే తప్ప మిగిలిన వారికి చెల్లించకపోగా మీనమేషాలు లెక్కిస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. అగ్రిగోల్డ్ బాధితులు ఆ రోజు నిరాహార దీక్ష డే ప్రతిపక్ష హోదాలో 2017 లో జగన్మోహన్ రెడ్డి తాను అధికారం చేపట్టిన వెంటనే అగ్రిగోల్డ్ బాధితులలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు 10 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా అందచేస్తానని చెప్పిన మాట మర్చిపోయారా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి అగ్రిగో ల్డ్ బాధితుల విషయంలో తక్షణమే స్పందించి ఆగస్టు 15వ తేదీ నాటికి అగ్రిగోల్డ్ బాధితులకు వెంటనే చెల్లింపులు చేయాలని అలా కాని పక్షంలో అగ్రిగోల్డ్ బాధితులు అన్ని రాజకీయ పక్షాల నాయకుల సహ కారంతో పెద్ద ఎత్తున అందోళన చేపట్టడమే కాకుండా భవిష్యత్తు లో రానున్న ఎన్నికలలో మీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఈరోజు అగ్రిగోల్డ్ సంస్థ ఆస్తులు వేలకోట్ల రూపాయ లు ప్రభుత్వం చేతిలో ఉన్నాయని వాటిని ప్రభుత్వం తమ స్వార్థ ప్రయోజనాలకు వాడుకోవడానికి ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపిం చారు. ఇప్పటివరకు అగ్రిగోల్డ్ బాధితులు 650 మందికి పైగా ఆర్థికం గా మానసికంగా కృంగిపోయి ఆత్మహత్య చేసుకున్న అనే విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని, అయినా ముఖ్యమంత్రిలో చలనం లేకపోవడం చాలా బాధాకరమన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు సంఘీభావంగా సీపీఐ నెల్లూరు నగర కార్యదర్శి అరిగెల నాగేంద్ర సాయి మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులకు మొదటి నుండి అండగా సీపీఐ నాయకత్వంలోనే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటం చేస్తు న్నామని ఆ పోరాట ఫలితంగా కొంతమేరకు బాధితులకు సాయం అందిందని మిగిలిన వారికి సాయం అందించడంలో ప్రభుత్వం జాప్యం చేస్తోందన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు చేస్తున్న ఈ పోరా టానికి సీపీఐ తన సంపూర్ణ మద్దతును ప్రకటించడమే కాకుండా వారి పోరాటానికి పూర్తి సహకారాన్ని అందిస్తుందన్నారు. అనంతరం వారు కలెక్టర్ కు వినతి పత్రం అందజేసి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ , బిజెపి జిల్లా నాయకులు ఆంజనేయులు , తోపాటు పలువురు ప్రజా సంఘాల నాయకులు తమ మద్దతు ప్రకటించారు . జోరు వర్షం కురుస్తున్నా అగ్రిగోల్డ్ బాధితులు ఈ ప్రదర్శనలో పాల్గొని తమ నిరస న తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా నాయకులు వి రామదాసు, టి సుబ్రమణ్యం లతోపాటు పలువురు పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కరించాలని కలెక్టర్ కు వినతి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లోని తేగచర్ల గ్రామంలో నీటి సమస్యను పరి ష్కరిం చాలని స్థానికులు, బిజెపి మండల అధ్యక్షు లు దూడల పెంచలయ్య ఆధ్వర్యం లో సోమవా రం 'జగన న్నకు చెబు దాం' స్పందనలో

నెల్లూరు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ విషయమై దూడల పెంచలయ్య మాట్లాడుతూ రాపూరు మండలం తెగచర్లలో సుమారు 250 కుటుంబాలు తాగు నీటికోసం కటకట లా డుతున్నారని, నీటి కోసం చేతి పంపులపై ఆధారపడు తున్నా రన్నారు. గిరిజనులు, మహిళలు, వృద్ధులు నీటి కోసం అష్టకష్టాలు పడుతూ గత 50 సంవత్సరాల నుండి జీవనం సాగిస్తున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ సమస్యకు పరిష్కారం అందిస్తారని త్వరితగతిన గ్రామంలో నీటి సమస్యను పరిష్క రించాలని కలెక్టర్‌కి వినతిపత్రం అందించామని దూడల తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు బత్తల సింహాద్రి, మనుబోట రమేష్ పాల్గొన్నారు.

రిటైర్డ్ అయినా రావాల్సిన జీతం ఇవ్వలేదు..

- పిఎసిఎస్ అటెండర్ ఆవేదన

విశాలాంధ్ర-రాపూరు: రిటై ర్డు అయినా తన కు అందా ల్సిన జీతం ఇంకా ఇవ్వలే దని పిఎసి ఎస్ అటెండరు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు జగనన్నకు చెబు దాం.. స్పందన కార్యక్ర మంలో ఫిర్యాదు చేశారు. ఈ సం దర్భంగా రాపూరు పిఎసిఎస్ అటెండర్ గా పని చేస్తున్న తాటి కోటయ్య మాట్లాడుతూ 1991 మే నెల నుండి 2021 ఏప్రిల్ నెల వరకు 30 సంవత్సరాలు రాపూరు పిఎసిఎస్ లో అటెండర్ గా పనిచేసి పదవీ విరమణ చేసినప్పుడు తన నెల జీతం రూ. ఆరువేలు అని, 2 సంవత్సరాల 3 నెలల నుండి తనకు రా వలసిన పదవీ విరమణ ఆర్థిక ప్రయోజ నాలు, ఎర్న్‌డ్ లీవులు 240 రోజులకు రూ. 480,00, హాఫ్ ఫెయిల్యూ, మెడికల్ లీవు రూ.12 వేలు కలిపి రూ.60 వేలు రావలసి ఉండగా తాను పదవీ విరమణ చేసినప్పటి నుం డి సంఘ అధ్యక్షుల కు, సిఈఓకి దఫా దఫా లుగా అడిగి నప్పటికీ సంఘం లో డబ్బులు లేవ ని, వచ్చిన వెంటనే తాము పిలిచి ఇస్తామని చెప్పారని, పదవీ విరమణ చేసి రెండు సంవత్సరాల మూడు నెలల కాలం గడిచి నప్పటికీ ఇంతవరకు తనకు రావలసిన ఆర్థిక ప్రయోజనాలను ఇవ్వ కుండా కాలయా పన చేస్తున్నారని సోమవా రం జగనన్నకు చెప్పుకుందాం స్పందన కార్యక్ర మంలో రాపూ రు మండల తహశీల్దా రుకి విన్న వించు కున్నారు. తనకు రావలసిన రూ.60వేలును రాపూరు పిఎసిఎస్ నుండి ఇప్పించాలని కోరారు.

ఫిర్యాదులు పునరావృతం కాకుండా పరిష్కరించండి: కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందనలో అందుకున్న విజ్ఞప్తులకు నాణ్యమైన పరిష్కారాలు అందించాలని, ఫిర్యాదులు పునరా వృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ సూచించారు. కార్యాల యంలోని ఎపిజె అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన వేదికలో కమిషనర్ పాల్గొని 'డయల్ యువర్ కమిషనర్' కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన ఫోన్ కాల్స్‌తో నేరుగా మాట్లాడారు. వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను కమిషనర్ సంబంధిత విభాగం అధికారులకు తెలిపి ఫిర్యాదు సూచించిన గడువు లోపు నాణ్యమైన పరిష్కారం అందించాలని ఆదేశించారు. అనంతరం ప్రజల నుంచి నేరుగా అర్జీలను కమిషనర్ స్వీకరిం చారు. అందుకున్న సమస్యలకు నిర్దిష్ట గడువులోపు పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశిం చారు. సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని ఆదేశించారు. జగనన్నకు చెపుదాం స్పందన, ఎ.పి సేవా పోర్టల్‌లను నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు ప్రతిరోజూ విధిగా మూడు సార్లు పరిశీలిం చుకోవాలని, ఫిర్యాదులు పెండింగులో లేకుండా జాగ్రత్త లు వహిం చాలని సూచించారు. స్పందన ఎండార్స్మెంట్ అర్జీదా రులకు అర్థమయ్యేలా ఉండాలని, సెక్షన్లు టెక్నికల్ విషయా లను పొందుపరచాలని కమిషనర్ సూచించారు. జగనన్న సురక్ష పథకం ద్వారా అర్హులందరికీ సంక్షేమాన్ని అందిం చేందుకు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని సచివాలయాల కార్యదర్శులను సమన్వయం చేసుకుని జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిషనర్ సూచిం చారు. స్పందన జగనన్నకు చెబుదాం సమస్యల పరిష్కారం తీరును పరిశీలించేందుకు ప్రత్యేక బృందాలు అర్జీదారునితో నేరు గా విచారణ చేస్తున్నాయని, నగర పాలక సంస్థ సంబం ధిత విభాగం అధికారి, సచివాలయ కార్యదర్శి ఫిర్యాదుదారుని కలిసి శాశ్వత పరిష్కారం అందించాలని సూచించారు. స్పం దన, జగనన్నకు చెబుదాం సమస్యలు పునరావృతం కాకుం డా అధికారులంతా కృషి చేయాలని కమిషనర్ సూచించారు. స్పందన వేదికలో అందించే ఫిర్యాదుల సంఖ్యను తగ్గించేందుకు అధికారులంతా సమన్వయంతో పని చేయాలని సూచించారు. అన్ని విభాగాల ఉన్నతాధికారులు తమ విభా గాల పనితీరును మెరుగుపరిచేందుకు ప్రత్యేక సమావే శాలు నిర్వహించుకోవాలని కమిషనర్ సూచించారు. విభాగాల ఉన్నతాధికారులు వారంలో తమకు కేటాయించిన 4 సచివా లయాలను తప్పనిసరిగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలిం చాలని, నోటీసు బోర్డుల ద్వారా సమాచారం ప్రజలకు అందేలా పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు.స్పందన వేదికలో అందుకున్న అన్ని సమస్యలకు పారదర్శకమైన పరిష్కారాన్ని, సూచించిన గడువులోపు పరిష్కారం అందిం చేందుకు అన్ని విభాగాల అధికారులు కృషి చేయాలని కమిషనర్ కోరారు.

ఘనంగా గుర్రం జాషువా వర్ధంతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాలలో సోమవారం గుర్రం జాషువా 52 వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు యం భాస్కర్ రావు విద్యార్థులతో కలిసి జాషువా చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ ఆధునిక తెలుగు కవులలో స్థానం పొందిన కవి గుఱ్ఱం జాషువా సమకాలీన కవిత్వ ఒరవడియైన భావ కవిత్వ రీతి నుండి పక్కకు జరిగి, సామాజిక ప్రయోజనం ఆశించి రచనలు చేసాడు. తక్కువ కులంగా భావించబడ్డ కులంలో జన్మించడం వల్ల అనేక అవమానాలు ఎదుర్కొన్నాడు. అయితే కవిత్వాన్ని ఆయు ధంగా చేసుకుని ఈ మూఢాచారాలపై తిరగబడ్డారని, జాషువా ఛీత్కా రాలు ఎదురైన చోటే సత్కారాలు పొందాడన్నారు. ఈ సందర్భంగా ఆయన జీవిత చరిత్ర గురించి పిల్లలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యా సంస్థల బంద్‌కు టిఎన్‌ఎస్‌ఎఫ్ పిలుపు

విశాలాంధ్ర- వరికుంటపాడు: రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం రోజు విద్యాసంస్థల బంద్ నిర్వహించాలని టిఎన్ఎస్ ఎఫ్, ఏఐఎస్ఎఫ్, పిడి ఎస్ యు, ఏఐఎస్ఏ, ఏఐడీఎస్ఓ ల ఆధ్వర్యం లో బందుకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వరికుంటపాడు మండలంలోని 24 పంచా యతీల్లో ఉన్న అన్ని పాఠశాలలలోని ఉపాధ్యాయులకు బంద్ నోటీసు లను టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కేజీ నుండి పీజీ వరకు విద్యార్థుల సమస్యలను ఎదుర్కొంటున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాల కారణంగా విద్యారంగం సంక్షోభంలో కూరుకు పోతుందని, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపు నిచ్చామన్నారు. ఈ బందుకు ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు సహకరించి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరెకొండ వెంకటరత్నం, గొల్లపల్లి గోపి, సాయి మధు, హరికృష్ణ, శ్రీకాంత్, వేణు తదితరులు ఉన్నారు.

కోదండరామస్వామి ఆలయంలో మండల పూజ

విశాలాంధ్ర-రాపూరు: రాపూ రు మండలంలోని పంగిలి బిసి కాలనీ కోదండ రామ స్వామి ఆలయంలో శ్రీరామ పట్టాభిషేకం నిర్వ హించారు. మండలం (41) చివరి రోజు పండుగను సోమవారం వేద పండితులు ప్రముఖులు నాగరాజు స్వామి వేద మంత్రాల నడుమ ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహిం చారు. గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో తమ మొక్కులను తీర్చుకొని తమ తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్య క్రమాన్ని అత్యంత వైభవంగా గ్రామ పెద్దలు టీ.వెంకటరాజు, వల్లేపు వెంకటాద్రి, డీ.వెంకటేశ్వర్లు, డి. అద వయ్య, వి.పెంచలయ్య, డి ఈశ్వరయ్య గ్రామ ప్రజలు వైభవంగా నిర్వహించారు.

దురాక్రమణ దారులపై చర్యలు చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర- మనుబోలు: మనుబోలులో స్థలం దురాక్రమ ణకు పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని నెల్లూరు కలెక్టరే ట్ లోని స్పందనలో బాధితుడు బొర్రా మోహన్ సోమవారం అర్జీ ని సమర్పించారు. ఈ

సంద ర్భం గా బాధితుడు మాట్లాడుతూ మనుబోలు మండ లం, మనుబోలు గ్రామ సర్వే నెం.220-2 ఎ-1రు విస్తీర్ణం 25 అంక ణాల స్థలం, అందులోని ఇంటిని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ముత్తుకూరు బ్రాంచ్ - 2 వారు 20.10.2022 తేదీన వేసిన ఈ ఆక్షన్ లో తాను కొనుగోలు చేసి తేదీ 27.02.2023 తేదీన ముత్తుకూరు 2 బ్రాంచ్ వారి వద్ద సేల్స్ సర్టిఫికేటు పొందిన తనకు సంపూర్ణ హక్కులు వున్నాయన్నారు. సదరు సేల్స్ సర్టిఫికేటు ప్రకారం సదరు ఆస్తికి తూర్పు ఆర్ అండ్ బి రోడ్డు గా ఉందని, కాగా సదరు రోడ్డు స్థలంను కొంతమంది ఆక్రమించి తన స్థలం నుండి తూర్పు వైపు గల రోడ్డు లోకి రాకపోకలు సాగించేందుకు అడ్డు తగులు తున్నా రన్నారు. రోడ్డుని దురాక్రమణ చేసిన వారిపై వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని అధికారులకు విన్నవించుకున్నారు.

అత్యంత వైభంగా పీర్ల పండుగ

విశాలాంధ్ర-రాపూరు: ముస్లీం లకు ముఖ్యమైన పండుగ మొహరం నెలలో 3 రోజులు పీర్లు పండుగ ను ఇప్పటి గ్రామాల్లో కుల మత బేధాలు లేకుండా హిందువులు కూడా కలిసి చేసుకునే పీర్ల పండుగను అంత్యంత వైభవంగా నిర్వహిస్తారు. మొహరం నెల మొదలైనప్పుడు పీర్లను దించుతారు. ఈనెల 27,28,29 తేదీలు గురువారం, శుక్రవారం, శనివారం మూడు రోజు లు పీర్ల పండుగను చేస్తారు. రాపూరు లో జరిగే పీర్ల పండుగ గురించి స్థానికులు ఆర్ష్ వెల్ఫేర్ అసోసియే షన్ చైర్మన్ పఠాన్ నూరేనబి తెలుపుతూ 27 వతేదీ గురువారం రాత్రి పెద్ద మకాన్ లో గుండం నిర్వహించి భక్తులు గుండంలోని నిప్పులపై నడవడం ఉదయం 5 గంటకు పెద్ద పీ రైన అల్లి సాహెబ్ పీర్లను ఎత్తి స్రామణి దూపంతో తప్పిట్లు తో జనం సందోహంతో పట్టణం లో తిరిగి మధ్యాహ్నంకు మ కాన్ లోకి తీసుకు వస్తారు. 28 వతేది శుక్ర వారం రాత్రి మిగత మసీదు పేట గ్రామ మకాన్ తో కలిపి నాల్గు మకాన్ లలో గుండము లు వేస్తారు. 29 వతేది శనివారం ఉదయం అన్ని మకాన్ లోని పీర్లను ఎత్తు తారు. స్రామణి దూపలతో తప్పిట్ల సందడిలో భక్తుల ఘో షనలతో రాపూరు పట్టణం లో ఊరేగించి మధ్యాహ్నం మళ్లీ మకాన్ కి చేయడం, తిరిగి సాయంత్రం 5 గంటలకు అన్ని మకాన్ లో పీర్లను ఎత్తి రాత్రి 11 గంటల వరకు పట్టణంలో తిరిగి చెరువులో నీటిలో త డిపి అల్విదా చదువుతూ తిరిగి మకాన్ లకు పీర్లు చేరుతాయి. మూడు రోజులు అత్యంత వైభవంగా నిర్వహించే పీర్ల పండుగ చూసేందుకు జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి, ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వస్తారని తెలిపారు.

ఆరవ రోజు కామాక్షితాయి కోటి కుంకుమార్చన

విశాలాంధ్ర - నెల్లూరు: జొన్నవాడ గ్రామంలో వెలసిన మల్లికా ర్జున స్వామి కామాక్షిస్తాయి అమ్మవార్ల ఆలయంలో సోమవారం కోటి కుంకుమార్చన ఆరవ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా 19.07.2023 నుండి తేదీ 29.07.2023 వరకు జరుగుతున్న కోటి కుంకుమార్చన మహాయజ్ఞం సందర్భం గా దేవస్థాన ఛైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుదు అధ్వర్యంలో కోటి కుంకుమార్చన పూజ అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఆరవ రోజు 24.07.2023 న ఉదయం ఉభయకర్తలకు ఆహ్వానం, గోపూజ, వృషబార్చన, లక్ష్మి గణపతి పూజ, శ్రీ స్వామి వారికి అభిషేకం, అమ్మవారికి నవావరణ పూజ మహాన్యాస పూర్వక ఏకాదశి పూజలు కార్యక్రమాలు, ఆలయ అర్చకులు నిర్వహించారు. సాయంత్రం కౌమారి పూజ, సువాసిని పూజ, శ్రీవార్ల శాంతి కళ్యాణం నిర్వహించారు. ఈరోజు ఉభయకర్తలుగా హైదరా బాద్ వాస్తవ్యులు ఆనంద్ సుధాకర్ సాయి సత్య దంప తులు, తిరుపతి వాస్తవ్యులు రాజారెడ్డి రమ దంపతులు స్వామి అమ్మవార్ల సేవార్థులు, భక్తులు పాల్గొన్నారు. దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుదు దంపతులు, దేవస్థాన కార్య నిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు పాలక మండలి సభ్యులు ఉభయ కర్తలను ఆలయ మర్యాదలతో ఆహ్వానించి శ్రీ వార్లకు ప్రత్యేక పూజలు చేయించారు. కోటి కుంకుమార్చన ఐదవ రోజు భక్తులు అధిక సంఖ్యలో శ్రీవార్లను దర్శించుకున్నారు. భక్తు లకు తాగునీరు, వసతి, ఉచిత ప్రసాదాలు, అన్న ప్రసాదములు దర్శన క్యూ లైన్, అర్జిత సేవలు తదితర ఏర్పాట్లు ఆలయ ఛైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుదు , దేవస్థాన కార్య నిర్వ హణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు పాలక మండలి సభ్యులు గుమ్మా రఘురామయ్య తిరువాయి నందకుమార్ ముంగర శివకుమార్ పర్యవేక్షించారు.

ఓటర్ల వెరిఫికేషన్‌పై బిఎల్‌వోలతో సమీక్ష: టీడీపీ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలో ఓటర్ల

చేర్పులు మార్పు లు, ఓటర్ల వెరిఫి కేషన్, తీసివేతల గురించి గ్రామ సచి వాలయాల బిఎల్‌వో లతో టీడీపీ నాయ కులు సమీక్షించారు. అందులో భాగంగా సోమవారం మండలం లోని శానాయపాలెం, గిలకపాడు, సంక్రాంతి పల్లి, ఎంవి పురం, వెపినాపి గ్రామాల్లో ఓటర్లు 2022, 2020, 2023,2024 సంవత్సరంలో ఓటర్ల చేర్పులు మార్పులు ఓటర్ల వెరిఫికేషన్ తీసివేతల గురించి సచి వాలయం బిఎల్‌వోలతో టీడీపీ మండల అధ్యక్షులు దందోలు వేంకటే శ్వర రెడ్డి, తిరుపతి పార్లమెంట్ అధికారి ప్రతినిధి నువ్వుల శివరామకృష్ణ, రాష్ట్ర ఎస్‌సి సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి పచ్చిగళ్ళరత్నం, సమీక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ వైర్లపై చెట్టు కొమ్మలు తొలగింపు

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: మండలంలోని చుండి గ్రామంలో ప్రధాన విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలను విద్యుత్ ఏఈ మధుబాబు ఆదేశాలతో విద్యుత్ సిబ్బంది సోమవారం తొలగించారు.గత కొంతకాలంగా విద్యుత్ తీగలకు చెట్టుకొమ్మలు అడ్డుపడి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రజల సమ స్య లు పరిష్కారం కోసం విద్యుత్

మెయిన్ లైన్ కు తగులు తున్న చెట్లను విద్యుత్ సిబ్బంది తొల గించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఏఈ మధుబాబును విద్యుత్ సి బ్బంది సజ్జల నారాయణ, దాసరి నాగరాజు,పి.శ్రీనివాసులు,పంది చెన్న య్య ను ప్రజలు అభినందించారు.

పాలకులు మారినా పరిస్థితులు మారవా..?

విశాలాంధ్ర- వరికుంటపాడు: వర్షాకాలం వచ్చిందంటే వరికుంటపాడు గ్రామ పంచా యతీ పరిధిలోని జంగం రెడ్డి పల్లి ఎస్సీ కాలనీ వాసుల కష్టాలు వర్ణనాతీతం. వర్షం వచ్చి న ప్పుడల్లా బురద రోడ్ల

పై ప్రయాణం ఎలా సాగించాలని గ్రామస్తులు, విద్యార్థు లు ఆవేదనకు గుర వు తున్నారు. 'ఏటా ఈ తిప్పలు పడాల్సిందేనా? మా బతుకు లు మారవా? అంటూ అధికారులు, ప్రజాప్రతి నిధులకు తమ గోడు పట్టదా?' అంటూ అసహనం వ్యక్తం చేస్తు న్నారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు రోడ్ బురద మయంగా మారి నడవ దానికే నరకప్రాయంగా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్ర వాహన దారులు పలుమార్లు ప్రమాదాలకు గురయ్యారు. ఇకనైనా సంబంధిత అధికా రులు తక్షణమే గ్రామానికి రోడ్డు మం జూరు చేయాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

ఘనంగా పినాకిని 16వ వార్షికోత్సవం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నెల్లూరు లోని టౌనుహాలులో 16వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ముందు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కాకినాడకు చెందిన సమాజ సేవకుడు, భట్రాజు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చక్రాల ఫకీర్ రాజుకు చేస్తున్న సేవలకు "విశిష్ట సేవా రత్న" లభించింది. ఈసందర్భంగా జి.ఎస్.టి. అసిస్టెంట్ కమీషనర్ డాక్టర్ ఉషా కిరణ్ చేతుల మీదుగా ఫకీర్ రాజును శాలువా, మెమెంటో, ప్రశంసాపత్రం, పూలమాల, మెడల్, కిరీట ధారణతో ఘనంగా సత్కరించారు. అనంతరం రాష్ట్రస్థాయిలో కీర్తి పురస్కార గ్రహీత లు అరవ రాయప్ప, ఎన్.వి.సుబ్బయ్య, డాక్టర్ పి.ముత్తు, సవరం రోజీ రంజిత, షేక్ పర్వీన్, దూభిశెట్టి కళ్యాణి, లంకా ప్రసన్న కుమార్, పూనిపర్తి కృష్ణవేణి, నూనె సంకేత్ రోహిత్, కేతా సుధాకర్ రెడ్డి, రావినూతల జయ కుమార్, రాచపాలెం రఘు, కె.వి.రమణయ్య, అనురాధ లను ఘనంగా సత్కరించారు. మురళీ మోహన్ రాజు అధ్యక్షతన జరిగిన సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈకార్యక్ర మంలో అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీ మోహన్ రాజు, డాక్టర్ కొండూరు హరినారాయణ రెడ్డి, పేర్నపాటి శ్రీరామరాజు, బొనిగి ఆనందయ్య, మెట్టు రామచంద్ర ప్రసాద్, ఆర్.ఆర్.గాంధీ నాగరాజన్, తాళ్లూరి సువర్ణ కుమారి, పేరూరి ప్రదీప్, షేక్ రియాజ్ బాషా, అందే శ్రీనివాసులు, స్వర్ణ సుప్రవీణ, సినీ నిర్మాత కప్పా మురళీ రాజు పాల్గొన్నారు.

అహింస పాలన పొందడమే ధ్యేయం: ఆర్ఆర్ గాంధీ నాగరాజన్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అహింస పాలన పొందడమే మన ధ్యేయమని గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఆర్ఆర్ గాంధీ, నాగరాజన్ పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నెల్లూరు జాకీర్ హుస్సేన్ నగర్ లోని ఎస్.వి.ఆర్.హైస్కూలు నందు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, పోటీలో గెలుపొందిన విద్యార్థులు సంతోష్ (ప్రథమ), షేక్ హాలీమా (ద్వితీయ), వి.మోహిత్ కుమార్ (తృతీయ), వెండి బహుమతులు ట్రస్ట్ అధ్యక్షురాలు బంగారు భారతి అందజేశారు. ఎ.విజిత కన్సొలేషన్ అందుకోగా, ప్రోత్సాహక బహుమతులు 24 మందికి మెడల్స్ అందజేశారు. ఈసందర్భంగా నాగరాజన్ మాట్లాడుతూ స్త్రీ రక్షణ లేని స్వతంత్రం స్వాతంత్రం కానే కాదు. విద్యార్థి దశ నుండే దేశ భక్తి పెంచుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో స్కూలు కరెస్పాండెంట్ అందే శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ బి.రమేష్ బాబు, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు, బి.కృష్ణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ మునిసిపల్ చైర్మన్ ను పరామర్శించిన ఎంపి

విశాలాంధ్ర - కావలి: మాజీ మునిసిపల్ చైర్మన్ గ్రంధి యానాది శెట్టి సతీమణి లక్ష్మీకుమారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు ఆదివారం యానాది శెట్టి గృహానికి విచ్చేసి, యానాదిశెట్టి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి, మనో ధైర్యాన్ని నింపి, బాధా తప్త మనస్సుతో విచారంవ్యక్తం చేశారు. యానాది శెట్టి కుమార్తె మాజీ మునిసిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, అల్లుడు శ్రీకాంత్ లతో మాట్లాడి యోగ క్షేమాలు అడిగి తెలుకొన్నారు. ఈ కార్యక్రమంలో అమరా వేదగిరి సుబ్బారాయుడు గుప్తా, గాదం శెట్టి వేణుగోపాల్, పాదర్తి నాగరాజు, సువర్ణ హెూమ్ నీడ్స్ శ్రీను, కుర్రా సూర్యనారాయణ, ప్రసన్నాంజనేయులు, బాలకృష్ణ, జెన్నీ, దస్తగిరి, ఖాదర్ బాష, సుధాకర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

నేడు జగనన్న సురక్ష: ఎంపీడీఓ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: జగనన్న సురక్ష కార్యక్రమం మండలం లోని పోకూరు సచివాల యం ప్రాంగణంలో మంగళ వారం ఉదయం 9.30 గంట లకు ప్రారం భమవుతుందని ఎంపీడీఓ రఫిక్ అహ్మద్ సోమవా రం ఒక ప్రకటన ద్వారా

తెలిపారు. ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పం చులు, గ్రామ ప్రజలు మండల స్థాయి అధికారులు అందరూ ఈ కార్యక్ర మానికి తప్పక హాజరు కావాలని ఈ సందర్భంగా కోరారు.

తెలుగు భాషను ప్రాథమిక దశ నుంచి బోధించాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విద్యార్థులకు ప్రాథమిక దశ నుంచే తెలుగు భాషను బోధిం చాలని సోమవారం కేంద్రీయ విద్యాల య ప్రిన్సిపాల్ దొరసాన మ్మ కు నెల్లూరు జిల్లా రచయి తల సంఘం నాయకులు అను ముల జయప్రకాష్ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరులో కేంద్రీయ విద్యాలయం స్థాపించిన నాటి నుంచి ప్రజల అభిమానాన్ని చూరగొంటూ విద్యార్థు లను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే సంక ల్పంతో మీరు ముందుకు సాగుతున్న తీరును ముందుగా అభిమానిస్తున్నామని, అదే విధంగా విద్యతో పాటు కళలు, ఆట పాటలను విద్యార్థు లకు బోధిస్తున్న తీరు అభినం దనీయం అన్నా రు. ఈ సందర్భంగా తెలుగు భాషా బోధ న కు సంబం ధించిన విషయాన్ని మీ దృష్టికి తీసుకు రావాలని భావిస్తున్నామన్నారు. నూతన జాతీ య విద్యావిధానం - 2020 ప్రకారం విద్యా ర్థులకు మాతృభాషలో ప్రాథమిక విద్యను అం దించాల్సిన అవసరం ఉందని, మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు లాంటి ఎంతో మంది తరచూ మాతృ భాషల్లో బోధిం చాల్సిన ఆవశ్య కత గురించి చెబుతు న్నారన్నారు. ఈమధ్య హైకోర్టు సైతం మాతృభాషలో విద్యను బోధిం

చాల్సిన అవసరం గురించి తెలిపిం దన్నా రు. ఈ నేపథ్యంలో ప్రాథ మిక స్థాయిలో మాతృభాష బోధన ఆవశ్య కతను మీరు గుర్తిస్తారని ఆశిస్తు న్నా మన్నారు. ప్రాథమి క స్థాయిలో విద్యా ర్థులకు తెలుగు ను ఓ భాషగా బోధించగల మీ అధికారాన్ని విని యోగించి, మన మాతృభాష తెలుగును పిల్లలు నేర్చుకు నేందుకు తోడ్పడాలని ఆశిస్తు న్నామ న్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా రచ యితల సంఘం అధ్యక్షులు అనుముల జయ ప్రకాష్, పీఎంపీ జిల్లా అధ్యక్షులు శాఖ వరపు వేణుగోపాల్, బొగ్గవరపు శ్రీమన్నా రాయ ణ, హస్తి మోహన్ రాజు, గోపీనాథ్ , తదితరులు పా ల్గొన్నారు.

శ్రీ సత్యం జీ మెగా హోమ్ సిటీ ప్రారంభం

- పండుగులా కస్టమర్ మేళా
- కస్టమర్లకు పట్టుచీరలు పంపిణీ - విచ్చేసిన జబర్దస్త్ టీం
- కాగితాలపూరు రోడ్డులో న్యూ వెంచర్ ప్రారంభం

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు చెన్నై కలకత్తా 16 నెంబర్ జాతీయ రహదారి పక్కన కాగితాలపూరురోడ్డు వద్ద ఆదివారం శ్రీ సత్యం జీ న్యూ మెగా హోమ్ సిటీ ప్రారంభించారు. ఈ న్యూ వెంచర్‌ని సత్యం జీ ప్రారంభిం చడం విశేషం. జాతీయ రహదారి పక్కన అనువైన ప్లాట్లను కస్టమర్లకు అందిస్తున్నామని ఈ సందర్భంగా సత్యం జీ తెలిపారు. జాతీయ రహదారి పక్కన కమర్షియల్ బిట్లు చాలా అనువైన వాతావరణంలో ఎలాంటి తుఫాను వెల్లువలు, వరదలు ఇబ్బందులు ఉండవని చెప్పా రు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఎలక్ట్రిసిటీ,



ప్రశాం త మైన వాతావరణం, 24 గంటలు రవాణా, ప్రయా ణ సౌకర్యా లు, దగ్గర్లో బస్టాప్ దగ్గరలోనే రైల్వే స్టేషన్ వంటి అనేక సౌకర్యా లు వసతులు ఉన్నాయని సత్యం జీ వివరించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి కస్టమర్ మేళా కు వచ్చిన మహిళలకు పట్టుచీరలు సత్యంజి అందజేశారు. కస్టమర్లకు మంచి భోజనం పెట్టా రు. ఈ కార్యక్రమంలో నెల్లూరు, గూడూరు ,మనుబోలు కాగితా లపూర్ నుంచి పలువురు విచ్చేయడం విశేషం.ఈ కార్యక్రమంలో శ్రీ సత్యం జీ డైరెక్టర్ మహేష్ పాల్గొన్నారు.

స్మార్ట్ సిటీస్ మిషన్ కింద 281 ప్రాజెక్టులు మంజూరు వాస్తవమేనా?

- రాజ్యసభ సభ్యులో ప్రశ్నించిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పార్లమెంట్ లో రాజ్య సభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్‌లో గుర్తించబడిన నాలుగు స్మార్ట్ సిటీలలో, స్మార్ట్ సిటీస్ మిషన్ కింద 281 ప్రాజెక్టులు మంజూరు కావడం వాస్తవమేనా? అమరావతిలో 13 ప్రాజెక్టులు, కాకినాడలో 22, తిరుపతిలో 47 ప్రాజెక్టులు, విశాఖపట్నంలో 8 ప్రాజెక్టులు పూర్తి కావలసినవి ఉన్నాయనే విషయం వాస్తవమేనా? అలా అయితే దానికి గల కారణాలు, పైన పేర్కొన్న ప్రాజెక్టులు ఎప్పటి లోపు పూర్తవుతాయో తెలపాలని రాజ్యసభలో సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. స్పందించిన కేంద్రమంత్రి కౌశల్ కిషోర్ , భారత ప్రభుత్వం 25 జూన్ 2015న స్మార్ట్ సిటీస్ మిషన్ (ఎస్‌సిఎం) ని ప్రారంభించిందని, జనవరి 2016 నుండి జూన్ 2018 వరకు 4 రౌండ్ల పోటీల ద్వారా 100 స్మార్ట్ సిటీలు ఎంపికయ్యాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 4 నగరాలు స్మార్ట్ సిటీలుగా అభివృద్ధి చేసేందుకు ఎంపిక అయ్యాయన్నారు. అమరావతి, కాకినాడ, తిరుపతి, విశాఖపట్నం వీటికి సంబంధించిన నిధుల పనుల వివరా లు ఇలా వున్నాయని తెలిపారు. అమరావతికి మంజూరైన నిధులు 1,016 కోట్లు, వినియోగించిన మొత్తం 779.07 కోట్లు, కొన సాగుతున్న ప్రాజెక్టులు 7 (302.86 కోట్లు), పూర్తి అయినవి 12 (627.15), మొత్తం ప్రాజెక్టులు : 19 (930.01 కోట్లు) అన్నారు. కాకినాడ కు 978 కోట్లు, మంజూరయ్యాయని, 774.10 కోట్లు విని యో గించారన్నారు. 22, (787.11 కోట్లు) కొనసాగుతున్నాయని, రూ.72 కోట్లు (1,123.13 కోట్లు) పూర్త య్యా యన్నారు. మొత్తం ప్రాజెక్టులు 94 రూ.(1,910.24 కోట్లు) మంజూర య్యాన్నారు. తిరుపతికి రూ.578 కోట్లు మంజూ ర య్యా యని, రూ.386.82 కోట్లు, విని యో గించా రని, 42 (1,562.56 కోట్లుతో) కొనసాగు తున్నా యన్నా రు. 63 (రూ. 424.27 కోట్లతో) పూర్తయ్యాయని తెలిపారు. మొత్తం ప్రాజెక్టులు 105 (రూ.1,986.83 కోట్లు) మంజూం`య్యా య న్నారు. విశాఖపట్నం కి రూ.966 కోట్లు మంజూరయ్యాయని, రూ. 786.44 కోట్లతో కొనసా గుతున్నాయ న్నారు. ప్రాజెక్టులు 5 (రూ.1,116.39 కోట్లతో) పూర్తి అయ్యాయని, 56 (రూ.908.84 కోట్లు), మొత్తం ప్రాజెక్టులు : 61 (రూ.2,025.23 కోట్లు) మంజూ రయ్యాయని తెలిపారు. 4 స్మార్ట్ సిటీలకు రూ.3,538 కోట్లు, మంజూ రయ్యాయని, రూ.2,726.43 కోట్లువినియో గించారని,76, (3,768. 92 కోట్లతో) కొనసాగు తున్నాయన్నారు. ఇప్పటి వరకు 203 (రూ. 3,083.39 కోట్లతో) పూర్తి అయ్యా యని తెలిపారు. మొత్తం ప్రాజెక్టులు 279 (రూ.6,852.31 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. స్మార్ట్ సిటీస్ మిషన్ అమలు వ్యవధి జూన్ 2024 వరకు పొడిగించబడిందని, ఆంధ్రప్రదేశ్‌తో సహా, అన్ని స్మార్ట్ సిటీలు, తమ ప్రాజెక్టులను నిర్దేశిత వ్యవధిలో పూర్తి చేయాలని భావిస్తున్నారని తెలిపారు.